# ‘చారుకొండ’పై బురదజల్లితే సహించం

## గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రోహిత్‌నాయక్

**వనం నాగయ్య, కెరటం న్యూస్**



ఖబర్దార్.. బహుజన మేధావి తెలంగాణ విద్యా కమీషన్ మెంబర్ చారకొండ వెంకటేష్‌పై బురదజల్లితే ఊరుకోం.. అవాస్తవాలు ప్రచారం చేస్తే సహించం అని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాత్లవత్ రోహిత్ నాయక్ ఫైర్ అయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... రాష్ట్ర విద్యా కమిషన్ మెంబ ర్‌గా, బహుజన మేధావిగా నిరంతరం విద్యా ర్థులు, నిరుద్యోగుల పక్షాన నిలబడుతున్న చారకొండ వెంకటేష్ గారిపై కొందరు కావాల నే రాజకీయ కుట్రతో, ఎలాంటి ఆధారా లు లేని చౌకబారు పోస్టర్ ప్రచారాలకు తెరలేప డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎవరి ఎంగిలి మెతుకుల కోసమో ఆశపడి, ఒక నిజాయితీ గల వ్యక్తిపై బురదజల్లాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని రోహిత్ నాయక్ హెచ్చరిం చారు. ఈ సందర్భంగా వాస్తవాల ను ప్రజల ముందు ఉంచుతున్నామన్నారు.

ప్రధానంగా రాజకీయ కుట్రలో భాగంగా బురదజల్లే ప్రయ త్నం జరుగు తోందన్నారు.

క్షేత్రస్థాయిలో విద్యా ర్థులకు, నిరుద్యోగులకు నిరంతరం అందు బాటులో ఉంటూ బహుజన గొంతుకగా నిలు స్తున్న చారకొండ వెంకటేష్ ఎదుగుదలను ఓర్వలేకనే ఈ దుష్ప్రచారం చేస్తున్నారు.

కేవలం ఒక పోస్టర్ వేసి, ఏ విధమైన ప్రాథమి క ఆధా రాలు లేకుండా “లక్షల వసూళ్లు’ అని రాయ డం సదరు వ్యక్తుల రాజకీ య దిగజారు డుతనానికి నిదర్శన మన్నారు. గత ప్రభుత్వ ‘317 జీవో’ శాపం ఉద్యోగ సమస్యల పై నిరంతర పోరాటం గుర్తు చేశారు. గత ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో తెచ్చిన 317 చీకటి జీవో ప్రభుత్వ ఉద్యోగులకు కరోనా కంటే ప్రమాదకరంగా మారింది. ఆ జీవో వల్ల చనిపో యిన ఉద్యోగుల కుటుంబా లను అడిగితే ఆ బాధ ఏంటో తెలుస్తుంది. 317 జీవో తెచ్చిన అస్తవ్యస్త పరిస్థితుల వల్ల కొన్ని జిల్లాల్లో క్యాడర్ స్ట్రెంత్ నిండిపోయి, ఉద్యోగాల ఖాళీలు లేక తీవ్ర గందరగోళం నెలకొంది. ఉద్యోగుల సమ స్యలపై, ఈ జీవో తెచ్చిన నష్టాలపై మొదటి నుంచి నిరంతరం పోరాటం చేస్తూ, బాధితులకు అండగా నిలిచిన చరిత్ర చారకొండ వెంకటేష్‌ది. ఆ పాత లోపాలను సరిదిద్దుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ అత్యం త పారదర్శకంగా జరుగుతోంది. ఇలాంటి ఆన్‌లైన్ వ్యవస్థలో ఒక వ్యక్తి లంచాలు తీసుకుని బదిలీలు చేయిస్తాడనడం ముమ్మాటికీ అవాస్త వం, హాస్యాస్పదమన్నారు. ఆకునూరి మురళి రాజీనామాతో ముడిపెట్టడం విడ్డూర మని రోహిత్ అన్నారు. ఆకునూరి మురళి గారు తన పదవికి రాజీనామా చేయడానికి గల వ్యక్తిగత కారణాలు వేరే ఉన్నప్పటికీ దాన్ని కూడా చారకొండ వెంకటేష్ గారికి ఆపాదిస్తూ కథలు అల్లడం విమర్శకుల దివాళాకోరుతనానికి నిదర్శనం. ఒక అధికారి నిర్ణయాన్ని మరొకరిపై బురదజల్లడానికి వాడుకోవడం దారుణమన్నా రు. నిరుద్యోగుల, విద్యార్థుల ఉద్యోగ పక్షపాతిగా ప్రతిరోజూ వందలాది మంది పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు, నిరుద్యోగులు తమ సమస్యలతో వస్తే, కమిషన్ మెంబర్‌గా వారికి పెద్దన్నలా అండగా ఉంటూ సలహాలు, సహకారం అందిస్తున్న వ్యక్తి చారకొండ వెంకటేష్ అని రోహిత్ నాయక్ గుర్తు చేశారు.